



Truth of News

# సూర్య వాస్తవం

RNI NO : APTEL/25/A0239

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 127 | సోమవారం 13 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

బీఎస్ఎఫ్‌లో తొలి మహిళాఫ్లైట్ ఇంజనీరుగా

## భావనా చౌదరి



న్యూఢిల్లీ, సూర్య వాస్తవం, అక్టోబరు 12: బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్)లో తొలి మహిళా ఫ్లైట్ ఇంజనీరుగా ఇన్‌స్పెక్టర్ భావనా చౌదరి నియమితులయ్యారు. బీఎస్ఎఫ్‌లో విమాన విభాగం 1969లో ఏర్పాటు కాగా, ఇంజినీరు పదవిలో మహిళను నియమించడం ఇదే ప్రథమం. నలుగురు పురుషులతో పాటు శిక్షణ పొందిన భావనకు ఇటీవలే బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ చౌదరి ఫ్లయింగ్ బ్యాడ్జెస్‌ను అందజేశారు.





ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మదరసా దారుల్ ఉలూం దేవ్ బంద్‌ను దర్శించడానికి విచ్చేసిన అఫ్ఘానిస్థాన్ విదేశాంగ మంత్రి మౌలానా హాఫిజ్ ఖాన్ ముత్తఖీని గౌరవంగా స్వాగతించిన జమియతే ఉలేమా ఏ హింద్ జాతీయ అధ్యక్షులు హజరత్ మౌలానా అర్షద్ మదనీ దామత్ బరకాతుహుమ్..

– ఢిల్లీ సూర్య వాస్తవం ప్రతినిధి..

# నకిలీ మద్యంపై సిట్

- త్వరలోనే కుట్ర బయటపడుతుంది: సీఎం
- ఇది సాధారణంగా జరిగిన నేరం కాదు
- నకిలీ గుట్టు తేల్చేలా ఎక్సైజ్ సురక్ష యాప్
- ఈనెల 16 నుంచి అందుబాటులోకి
- ప్రజారోగ్యమే నాకు ముఖ్యం
- యాచకుల మరణాలనూ 'నకిలీ' ఖాతాలో వేస్తున్నారు
- తప్పుడు ప్రచారం సహించం
- సీఎం చంద్రబాబు హెచ్చరిక
- 'సిట్'లో ఏలూరు ఐజీ అశోక్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్



**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబరు 12:** నకిలీ మద్యం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇది సాధారణంగా జరిగిన నేరం కాదని... భారీ కుట్ర ఉందని తెలిపారు. కుట్రదారులెవరో త్వరలోనే బయటపడుతుందని అన్నారు. ఇందులో దిగ్భ్రాంతికరమైన అంశాలు వెలుగు చూసే అవకాశముందని తెలిపారు. ఆదివారం సాయంత్రం ఉండవల్లిలోని నివాసంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు 'ఎక్సైజ్ సురక్ష' పేరుతో కొత్త యాప్‌ను ఆవిష్కరించారు. మద్యం సీసాపై ఉన్న బార్ కోడ్‌ను యాప్ ద్వారా స్కాన్ చేస్తే ఆ సీసా ఉత్పత్తి నుంచి అమ్మకం వరకు అన్ని వివరాలు తెలుస్తాయని... కోడ్ స్కాన్ కాకపోతే అది నకిలీగా నిర్ధారణ అవుతుందని వివరించారు. ఈ యాప్ పనిచేసే తీరుపై ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. మరిన్ని వివరాలు చంద్రబాబు మాటల్లోనే... గత ప్రభుత్వ పాపం... నకిలీ మద్యం అనేది కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్య. 2019-24 మధ్య నకిలీ మద్యంప్రారంభమైంది. దాంతోపాటు గంజాయి, డ్రగ్స్ కూడా విచ్చలవిడిగా విస్తరించాయి. వాటిపై ఈ ప్రభుత్వం ప్రక్షాళన ప్రారంభించింది. 'ఈగల్' ద్వారా గంజాయిని

- మిగతా 2లో..

# మోదీకి ట్రంప్ ఆహ్వానం





- 'గాజా శాంతి' సమావేశానికి రావాలని పిలుపు
- ఈజిప్టు అధ్యక్షుడు అల్-సిసి నుంచీ ఆహ్వానం
- నేడు 20కి పైగా దేశాధినేతల సమక్షంలో ఒప్పందం
- భారత్ తరపున కేంద్ర మంత్రి కేవీ సింగ్ ప్రాతినిధ్యం

- మిగతా 2లో..

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం, అక్టోబరు 12:** ఈజిప్టులో సోమవారం జరగనున్న గాజా శాంతి ఒప్పంద కార్యక్రమానికి హాజరు కావాలని ప్రధాని మోదీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్-సిసి ఆహ్వానించారు.

# యువత.. పాతికేళ్ల భవిత కోరుతున్నారు

- ఉచితాలు, పథకాలు కాదు! - పవన్ కల్యాణ్ సంచలన ట్వీట్

**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబరు 12:** జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం చేసిన ట్వీట్ సంచలనం రేపుతోంది. ఏపీ యువత పాతికేళ్ల భవిష్యత్ కోరుతున్నారని..

- మిగతా 2లో..



సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# అమరావతిలో తొలి హెచ్‌వోడీ

**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబరు 12:** రాష్ట్ర రాజధాని అమరావతిలో సచివాలయ భవనాల నిర్మాణం తర్వాత మొట్ట మొదటిగా మున్సిపల్‌శాఖ నిర్మించిన(హెచ్‌వోడీ) భవనం సిద్ధమైంది. ఆ శాఖ పాలనా వ్యవహారాలు, కార్యకలాపాలు ఇకపై ఇక్కడ నుంచే నిర్వహించనున్నారు. ఈ పాలనా భవనాన్ని సీఎం చంద్రబాబు సోమవారం ప్రారంభించనున్నారు. రాజధానిలో పాలనా సౌలభ్యం కోసం మునిసిపల్ శాఖలోని అన్ని విభాగాలు ఒకే చోట అందుబాటులో ఉండేలా సరికొత్త హంగులతో ఈ భవనాన్ని నిర్మించారు. రాజధాని అమరావతి పేరును ప్రతిబింబించేలా భవనం ముందు ఆంగ్ల అక్షరం 'ఏ'తో ఎలివేషన్‌ను తీర్చిదిద్దారు. ఇకపై అమరావతి నిర్మాణ పనులన్నీ ఇక్కడి

- మిగతా 2లో..



- నేడు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి.. 'ఏ' అక్షరంతో భవనానికి ఎలివేషన్
- 4.32 ఎకరాల్లో 7 అంతస్థుల్లో నిర్మాణం.. మునిసిపల్ శాఖ పనులన్నీ ఇక ఇక్కడి నుంచే
- కొలువుదీరనున్న మునిసిపల్ మంత్రి, డైరెక్టర్, సీఆర్‌డీఏ, ఏడీసీ కార్యాలయాలు
- రాజధాని రైతులకు చేరువలో అధికారులు

## యువత.. పాతికేళ్ల భవిత కోరుతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఉచితాలు, సంక్షేమ పథకాలు కాదని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు. 2018 అక్టోబరు 12న పవన్ ఉత్తరాంధ్ర పర్యటనలో కొందరు యువకులతో భేటీ నిర్వహించి చర్చలు జరిపారు. అప్పటి ఫొటోను పౌరసరఫరాల మంత్రి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తాజాగా పోస్టుచేశారు. దానిని పవన్ ట్యాగ్ చేస్తూ.. 'ఏపీలో యువత సంక్షేమ పథకాలు, ఉచితాలు అడగడం లేదు. పాతికేళ్ల భవిష్యత్‌ను అడుగుతున్నారు. అందుకే తరచూ వారిని కలుస్తూ వారి కలలను నిజం చేసేందుకు కృషిచేస్తున్నా' అని ట్వీట్ చేశారు. ఇది సర్వత్రా చర్చకు దారితీసింది.

## మోదీకి ట్రంప్ ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)


కార్యక్రమానికి చివరి నిమిషంలో శనివారం మోదీకి ఆహ్వానం అందిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే గాజా స్ట్రిప్‌లో యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ పాల్గొంటారని వెల్లడించాయి. ఈజిప్టు అధ్యక్ష ప్రతినిధి తెలిపిన వివరాల ప్రకారం.. ట్రంప్, అబ్దేల్ ఫత్తాహ్ అల్-సిసి అధ్యక్షతన 20కి పైగా దేశాల నాయకుల సమక్షంలో సోమవారం మధ్యాహ్నం షర్మ్-ఎల్ షేక్‌లో గాజా శాంతి ఒప్పందం జరగనుంది. ఈ కార్యక్రమానికి ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఇటలీ ప్రధాని మెలోనీ, స్పెయిన్ ప్రధాని సాంచెజ్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ తదితర నాయకులు హాజరు కానున్నారు.

## కర్రెగుట్టల్లో కమాండో ట్రైనింగ్ స్కూల్

**సీఆర్‌పీఎఫ్ యోచన సరైన ప్రదేశం కోసం కొనసాగుతున్న సర్వే**

**న్యూఢిల్లీ/బీజాపూర్-సూర్య వాస్తవం, అక్టోబరు 12:** తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టల్లో కమాండో ట్రైనింగ్ స్కూల్‌ను ఏర్పాటు చేసే దిశగా కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) ప్రణాళికలు రచిస్తోంది. నక్సల్స్‌కు వ్యతిరేకంగా కర్రెగుట్టలు కేంద్రంగా జరిగిన ఆపరేషన్‌లో గత ఏప్రిల్, మే నెలల్లో 31 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో భాగంగా కొన్నేళ్లు మావోయిస్టులు స్థావరంగా మార్చుకున్న కర్రె గుట్టలను బలగాలు జల్లెడపట్టారు. సీఆర్‌పీఎఫ్, కోబ్రా యూనిట్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు కర్రెగుట్టల్లో చేపట్టిన 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'లో భాగంగా భారీ స్థాయిలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు మావోయిస్టులపై జరిగిన అతిపెద్ద ఆపరేషన్ ఇదే. 2026 మార్చి నాటికి దేశంలో వామపక్ష తీవ్రవాదానికి ముగింపు పలకాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. ఇందులో భాగంగానే ఈ ఆపరేషన్‌ను చేపట్టారు. దాదాపు 60 కిలో మీటర్ల పొడవు, 5-20 కిలో మీటర్ల వెడల్పుతో విస్తరించిన ఈ ప్రాంతంలో గుహలు, బంకర్లు వెలుగుచూశాయి. ఈ గుట్టలపై వివిధ రకాల జంతువులు, కీటకాలు కూడా ఉన్నాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కమాండో ట్రైనింగ్ స్కూల్‌కు అనుకూలమైన ప్రదేశాన్ని గుర్తించేందుకు సర్వే జరుగుతోందని అధికారిక వర్గాలు పీటీఐకి తెలిపాయి. ఒక ప్రాంతంపై విజయం ప్రకటించిన తర్వాత భద్రతా బలగాల ద్వారా ఆ ప్రాంతాన్ని స్వాధీనంలోకి తీసుకోవాల్సి ఉంటుందని, లేదంటే ఆయా వర్గాలు మళ్లీ సంఘటితమయ్యే అవకాశం ఉంటుందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. కమాండోలకు శిక్షణ ఇచ్చేందుకు కర్రెగుట్టల్లో శాశ్వత కేంద్రాన్ని స్థాపించడానికి గాను పారామిలటరీ దళం, ఛత్తీస్‌గఢ్ పోలీస్ నుంచి ఓ అధికారుల బృందం లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాల అంశాలను పరిశీలిస్తోందని మరో అధికారి తెలిపారు.

## ఆమ్కా జెట్‌ల రేసులో..
## హైదరాబాదీ సంస్థతో అదానీ జట్టు



**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబరు 12:** దేశీయంగా అభివృద్ధి చేయనున్న ఐదోతరం స్టెల్త్ యుద్ధ విమానం 'ఆమ్కా (అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్)' ప్రొటోటైప్ తయారీ రేసు లో హైదరాబాదీ సంస్థ కూడా భాగస్వామ్యం అవుతోంది. ఆమ్కా ప్రొటోటైప్ కాంట్రాక్టును దక్కించుకునేందుకు అదానీ గ్రూపులోని అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సంస్థ తాజాగా హైదరాబాద్‌కు చెందిన 'ఎంటార్ టెక్నాలజీస్' సంస్థతో జట్టుకట్టినట్టు తెలిసింది. విశ్వసనీయవర్గాలను ఉటంకిస్తూ బిజినెస్ స్టాండర్డ్ దీనిపై కథనాన్ని ప్రచురించింది. ప్రెసిషన్ ఇంజనీరింగ్ (కీలకమైన పరికరాలు, విడిభాగాలను ఎలాంటి లోపాలు లేకుండా అత్యంత కచ్చితత్వంతో తయారు చేయడం)లో ఎంటార్ టెక్నాలజీస్ సంస్థకు మంచి గుర్తింపు ఉంది. న్యూక్రియర్ పవర్ కార్పొరేషన్, ఇస్రో, డీఆర్‌డీవో తదితర సంస్థలకు ఎన్నో సంస్థలు ఎంటార్ టెక్నాలజీస్ కస్టమర్లుగా ఉన్నాయి. చంద్రయాన్-2, మంగళ్‌యాన్ మిషన్లకు అవసరమైన ఎలక్ట్రో న్యూమాటిక్ వ్యవస్థలను ఈ సంస్థే సరఫరా చేసింది.

## బాధితురాలు కాలేజీ బయటకు.. అర్ధరాత్రి ఎలా వెళ్లింది

కోల్‌కతా-సూర్య వాస్తవం, అక్టోబరు 12 : పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్ ప్రాంతంలో వైద్య విద్యార్థిని గ్యాంగ్‌రేప్ ఘటనపై ఆ రాష్ట్ర సీఎం మమత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అయితే బాధితురాలు అర్ధరాత్రి 12.30 గంటలకు కాలేజీ బయటకు ఎలా వెళ్లిందని ప్రశ్నించారు. ఆమె అర్ధరాత్రి బయటకు ఎలా వెళ్లిందో మెడికల్ కాలేజీ నిర్వాహకులు సమాధానం చెప్పాలన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలలు తమ విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ముఖ్యంగా రాత్రిళ్లు బయటకు అనుమతించకూడదన్నారు. బయట రాష్ట్రాల నుంచి వచ్చిన వారు హాస్టల్ నిబంధనలు పాటించాలని, రాత్రిళ్లు బయటకు వెళ్లకూడదని సూచించారు. గ్యాంగ్‌రేప్‌నకు పాల్పడిన నిందితులకు కఠిన శిక్ష తప్పదన్నారు. ఇతర రాష్ట్రాల్లోనూ మహిళలపై ఎన్నో నేరాలు జరిగాయని అవి కూడా ఖండించదగినవని చెప్పుకొచ్చారు. మణిపూర్‌లో ఇలాంటి ఘటనలు ఎన్నో అని.. అలాగే ఒడిశాలోనూ మహిళలపై ఎన్నో ఘోరాలు జరిగాయని ఆరోపించారు. అక్కడి ప్రభుత్వాలు వాటిపై కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. అయితే, అనంతరం తన వ్యాఖ్యలపై విమర్శలు రావడంతో మీడియా తన వ్యాఖ్యలను వక్రీకరించిందని ఆరోపించారు. "మీరో ప్రశ్న వేస్తారు.. దానికి నేను సమాధానం ఇస్తాను.. మీరు దాన్ని వక్రీకరిస్తారు.. ఇలాంటి రాజకీయాలు చేయవద్దు.." అని మీడియాను ఉద్దేశించి అన్నారు. కాగా వైద్య విద్యార్థిని గ్యాంగ్‌రేప్ కేసులో నలుగురు వ్యక్తులను పశ్చిమ బెంగాల్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. వీరిలో ఒకరు షేక్ రియాజుద్దీన్, మరొకరు షేక్ ఫిర్దౌస్‌గా గుర్తించారు. కాగా ఒడిశా సీఎం మాఝి ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మమతను కోరారు.

# నకిలీ మద్యంపై సిట్

(మొదటిపేజీ తరువాయి)

నియంత్రించాం. వైసీపీ ప్రభుత్వంలో డిస్టిలరీలను బలవంతంగా లాక్కున్నారు. నచ్చిన బ్రాండ్లు అమ్ముకున్నారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు లేకుండా చేశారు. వాటన్నిటిపై మేం వచ్చాక విచారణ ప్రారంభించాం. అయినప్పటికీ భయం లేకుండా నకిలీ మద్యమంటూ బరితెగించారంటే దీని వెనుక కుట్ర ఉందని అర్థమవుతోంది. నేరస్థులు ఎవరైనా సరే, ఎలాంటి ముసుగు కప్పుకొన్నా, ముసుగు తొలగించి కొరడా ఝులిపిస్తాం!

**ఈ పరిస్థితి ఇదే తొలిసారి...**

నేను సీఎంగా 15ఏళ్లు పూర్తిచేసుకున్నా. 15ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నా. మొత్తం టీడీపీ ప్రభుత్వం 22ఏళ్లు అధికారంలో ఉంది. కానీ, ఎప్పుడూ చూడని వింత ధోరణి ఇప్పుడు కనిపిస్తోంది. 1995 నుంచి ఇప్పటిదాకా నేను సీఎంగా ఉన్నప్పుడు ఎన్నడూ నకిలీ మద్యం చూడలేదు. దాని గురించి మాట్లాడాల్సిన అవసరం రాలేదు. ఇప్పుడు వైసీపీ వల్లే ఆ పరిస్థితి వచ్చింది. గత ప్రభుత్వంలో నాణ్యత లేకపోవడం, ధరలు పెంచడం వల్ల పక్క రాష్ట్రాల మద్యం రాష్ట్రంలోకి వచ్చింది. మేం ఇవన్నీ నియంత్రించాం. ములకలచెరువు ఘటనలో 16 మందిని, ఇబ్రహీంపట్నం ఘటనలో ఏడుగురిని అరెస్టు చేశాం. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు మా పార్టీకి చెందినా చర్యలు తీసుకున్నాం. ములకలచెరువు నకిలీ మద్యం బయటపెట్టిందే మా ప్రభుత్వం. దాని లోతుల్లోకి వెళ్లేకొద్దీ షాకింగ్ విషయాలు తెలుస్తున్నాయి. త్వరలో అవి బయటపెడతాం.

**వీరితోనే సిట్...**

నకిలీ మద్యంపై విచారణకు సిట్‌ను నియమిస్తున్నాం. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ, సీఐడీ ఎస్పీ కె.చక్రవర్తి, టెక్నికల్ ఎస్పీ మల్లికా గార్గ్, ఎక్సైజ్‌లో ఒక అధికారితో సిట్ ఏర్పాటుచేస్తున్నాం. ఆఫ్రికాలో నకిలీ మద్యం తయారీ నేర్చుకుని, దానిని ఏపీలో అమలుచేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇకపై ప్రతి మద్యం షాపులో ప్రతి సీసాను స్కాన్ చేసిన తర్వాతే అమ్మాలి. ఈనెల 16 నుంచి అన్ని మద్యం షాపుల్లో సురక్ష యాప్ అమల్లోకి వస్తుంది. వినియోగదారులు కూడా కొనుగోలు చేసిన సీసాలను స్కాన్ చేసి పరిశీలించాలి. ఏవైనా ఫిర్యాదులుంటే 14405 నంబరుకు కాల్ చేసి చెప్పవచ్చు. షాపులో స్కాన్ చేసిన తర్వాత దానిని బెల్టులకు పంపినా తెలిసిపోతుంది. ఎక్కడైనా బెల్టుల్లో అమ్మితే బెల్టు తీస్తాం!

**కుట్రలో భాగంగా శవ రాజకీయాలు**

కుట్రలో భాగంగా శవ రాజకీయాలు మొదలుపెట్టారు. వైసీపీ ప్రభుత్వంలో 30వేల మంది నాసిరకం మద్య వల్ల తీవ్ర వ్యాధులకు గురయ్యారు. జంగారెడ్డిగూడెంలో నకిలీ మద్యం తాగి 27 మంది చనిపోతే చిన్న విచారణజరపలేదు. చివరికి మృతులకు పోస్టుమార్టం కూడా చేయించలేదు. ఇప్పుడు రాష్ట్రంలో ఏ కారణంతో చనిపోయినా నకిలీ మద్యం వల్లే అని ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో భయం, అలజడి సృష్టించి, ప్రభుత్వం విఫలమైందనే ముద్ర వేయాలనే కుట్ర చేస్తున్నారు. ఈ ప్రభుత్వం ఎవరితో లాలూచీ పడదు. నకిలీ మద్యం పేరుతో కుట్రలు చేయాలని చూస్తే సాగవు. ఫేక్ వార్తలు వ్యాప్తి చేస్తే సీరియస్ చర్యలుంటాయి. ఆ వార్తల సోర్స్‌పైనా విచారణ చేస్తాం. నిజాలు చెబితే అభినందిస్తాం.

**అదే మీకూ మాకూ తేడా**

వైసీపీ హయాంలో నకిలీ మద్యంతో 27 మంది చనిపోయినా పట్టించుకోలేదు. అదే మా ప్రభుత్వంలో ఏలూరులో ఒకరు చనిపోతే వెంటనే పరీక్షలు చేయించాం. అతను ఇతర కారణాల వల్ల చనిపోయారని తేలినప్పటికీ అది నకిలీ మద్యం వల్లే అని ప్రచారం చేసి పైశాచికానందం పొందుతున్నారు. యాచకుల మరణాలనూ నకిలీ మద్యం ఖాతాలో వేసి శవ రాజకీయం చేస్తున్నారు. తప్పుచేసిన వారిలో రాజకీయ నాయకులు, అధికారులు, ఇంకా ఎవరున్నా వదిలిపెట్టం. ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయాలని చూసేవారిని కూడా వదలం.

**నేరాల్లో ఇరుక్కున్నవారికే అలవాటు**

నేరాల్లో ఇరుక్కుపోయినవారికే ఇలాంటి నకిలీ మద్యం నేరాలు చేయడం అలవాటుగా ఉంటుంది. వారు నేరం చేసి ఆ నెపం ఎదుటివారిపై మోపాలని చూస్తారు. గతంలో వివేకాహత్య కేసు ఎలా చేశారో చూశాం. ఇప్పుడు ఎక్సైజ్ మంత్రిని, కార్యదర్శిని విచారించాలని పిచ్చి డిమాండ్లు చేస్తున్నారు. నకిలీ మద్యంపై సీబీఐ దర్యాప్తు కోరడం... కేసుల డైవర్షన్ కోసం కూడా కావొచ్చు. ఎక్సైజ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలి. తప్పు చేస్తే కఠిన చర్యలుంటాయి. ఇకపై మీరు తప్పు చేయలేని విధానం తీసుకొస్తాం. మద్యం నాణ్యత పరిశీలన వ్యవస్థలు సక్రమంగా పనిచేయాలి. నాణ్యతలో చిన్న తేడా వచ్చినా ఊరుకోం.

# అమరావతిలో తొలి హెచ్‌వోడీ

(మొదటిపేజీ తరువాయి)

నుంచే పర్యవేక్షిస్తారు. అమరావతిలో సీడ్ యాక్సిస్ రోడ్డు ఈ-3-ఎన్11 కూడలి వద్ద రాయపూడి సమీపంలో మున్సిపల్‌శాఖ ప్రధాన కార్యాలయం నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. మొత్తం 4.36 ఎకరాల్లో ఏడు అంతస్థుల్లో దీన్ని పూర్తిచేశారు. హెచ్‌వోడీలో మునిసిపల్ శాఖ మంత్రి చాంబర్ సహా సీఆర్‌డీఏ, అమరావతి అభివృద్ధి కార్పొరేషన్(ఏడీసీ) అధికారుల చాంబర్లు ఉన్నాయి. ఇక ప్రధాన కార్యాలయానికి పక్కనే 8 ఎకరాల్లో పార్కింగ్ ఏరియాతో కలిపి పీఈబీ(ప్రీ-ఇంజనీర్డ్ బిల్డింగ్) విధానంలో మరో 4 భవనాలు నిర్మించారు.

**ఏడు అంతస్థుల్లో.. ఏమేమి?**

**గ్రౌండ్ ఫ్లోర్:** రిసెప్షన్, పబ్లిక్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్, రెస్టారెంట్, బ్యాంక్, ఏఐ కమాండ్ సెంటర్.
**ఫస్ట్ ఫ్లోర్:** సదస్సులు, సమావేశాలకు వివిధ హాళ్ల నిర్మాణం.
**2, 3, 5 ఫ్లోర్లు:** సీఆర్‌డీఏ కార్యాలయాలు.
**నాలుగో ఫ్లోర్:** మున్సిపల్‌శాఖ డైరక్టర్ ఆఫీస్.
**ఆరో ఫ్లోర్:** అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏడీసీ) ఆఫీస్.
**ఏడో ఫ్లోర్:** మున్సిపల్‌శాఖ మంత్రి, ముఖ్యకార్యదర్శి చాంబర్లు. పబ్లిక్‌హెల్త్ ఈఎన్‌సీ, ఏడీసీఎల్ ఆఫీసు.
**టెర్రస్ పీఈబీ:** డైనింగ్ హాల్.

హెచ్‌వోడీ సమగ్ర స్వరూపం!
మొత్తం విస్తీర్ణం 4.32 ఎకరాలు.
నిర్మాణం 3,07,326 చదరపు అడుగులు.
జీ7 అంతస్థులుగా నిర్మాణాలు.
గ్రీన్ జోన్ 0.88 ఎకరాలు.
పార్కింగ్ ప్రాంతం 1.36 ఎకరాలు.
ఓపెన్ స్పేస్ 0.96 ఎకరాలు.
ఎస్టీపీ 0.39 ఎకరాలు.
8 మంది సామర్థ్యంతో 7 లిఫ్టులు.
ఫోర్ వీలర్స్, 170 టూవీలర్స్‌కు పార్కింగ్.

**నాలుగు ఇతర భవనాలు**

**భవనం-1:** మెప్మా కార్యాలయం.
**భవనం-2:** టిడ్కో, ఏపీయూఎఫ్ఐడీసీ.
**భవనం-3:** స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, రెరా అప్పిలేట్ అథారిటీ, గ్రీనింగ్ కార్పొరేషన్.
**భవనం-4:** రెరా, టౌన్‌ప్లానింగ్‌ఆఫీసులు.

ఒక్కొక్క భవనం విస్తీర్ణం 41,500 చదరపు అడుగులు.
ఈ 4 భవనాలకు సంబంధించి ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం.

## ధాన్యం కొనుగోళ్లపై బోనస్ ఎఫెక్ట్

**- రైతులకు నేటికీ అందని రబీ బోనస్**

**బెజ్జూరు-సూర్య వాస్తవం, అక్టోబరు 12:** జిల్లాలో ఖరీఫ్ వరి పంట దాదాపు పూర్తి కావొచ్చింది. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సైతం ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గత రబీ సీజన్‌లో సన్న ధాన్యం బోనస్ డబ్బుల కోసం రైతులు ఎదురుచూస్తున్న ప్రస్తుత తరుణంలో ఈసారి ధాన్యం కొనుగోళ్లపై బోనస్ బకాయిల ప్రభావం పడే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి క్వింటాళ్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించడంతో గత రబీతో పాటు ఖరీఫ్ సీజన్‌లోనూ జిల్లాలో రైతులు భారీగా సన్నధాన్యాన్ని సాగు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో పెద్ద మొత్తంలో సన్నధాన్యం వస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గత రబీ సీజన్‌లో రైతాంగం అత్యధికంగా సన్నధాన్యాన్ని సాగు చేసినప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన బోనస్ మాత్రం ఇంకా ఇవ్వకపోవడంతో ఖరీఫ్ సీజన్‌లో సన్న ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటే తొందరగా డబ్బులు వస్తాయనే ఆలోచనలో రైతాంగం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ద్వారా మద్దతు ధరతో పాటు బోనస్ కూడా ఇస్తుండటంతో ఎక్కువ శాతం రైతులు సొసైటీలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాలకే ధాన్యం కొనుగోలు చేసేందుకు మొగ్గుచూపుతున్న ధాన్యం డబ్బుల చెల్లింపులు, బోనస్ ఆలస్యం వల్ల కొంత మంది రైతులు ప్రైవేటు వ్యాపారుల వైపుచూసే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునేందుకు బోనస్ ప్రకటించినప్పటికీ డబ్బులు చెల్లించడంలో ఆలస్యం కారణంగా రైతులు ఎదురుచూస్తున్నారు. ఆరుగాలం పండించిన పంటకు మద్దతు ధర సక్రమంగాలేక ఖర్చులు పెరిగిపోయి బోనస్ డబ్బులతోనైనా పెట్టుబడి సహాయంగా ఉపయోగపడుతుందని భావిస్తున్న రైతులు ప్రభుత్వం బోనస్ ఆలస్యంగా వేయడంతో కొంత నిరాశతో ఉన్నారు.

**గత రబీలో 12,730.280మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ...:**

జిల్లాలో వరిసాగు గణనీయంగా పెరగడంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో కూడా రికార్డు స్థాయిలో ధాన్యం వస్తుందని అధికారులు అంచనాకు వస్తున్నారు. గత రబీ సీజన్‌లో జిల్లాలో 2,506మంది రైతుల నుంచి 12,730.280 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేశారు. ఇందుకోసం జిల్లాలో యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి 40కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఐకేపీ ద్వారా 22, సొసైటీల ద్వారా 18 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 2506మంది రైతుల నుంచి ధాన్యం సేకరించగా ఇందులో 1,218మంది రైతులకు బోనస్ రావాల్సి ఉంది. రాష్ట్రప్రభుత్వం క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వడంతో రైతులు సైతం సన్నరకం ధాన్యం వేయడం ద్వారా లాభం ఉంటుందని భావిస్తున్నారు. రబీ సీజన్ ముగిసి మూడు నెలలు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ బోనస్ రాక అయోమయంలో ఉన్నారు.

**56వేల ఎకరాల్లో వరి సాగు...**

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 56వేల ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించడంతో వరి సాగు గణనీయంగా పెరుగుతూ వస్తోంది. ప్రభుత్వం అందించే బోనస్‌తో ఖరీఫ్ సాగుకోసం పెట్టుబడికి ఆసరాగా ఉంటుందని భావిస్తున్న రైతులకు బోనస్ చెల్లించడంలో ఆలస్యం కారణంగా రైతులు ప్రభుత్వానికి ధాన్యం విక్రయించేందుకు వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది. సన్నాలు సాగుచేస్తే దిగుబడులు రావని చీడపీడల బెడదతో నష్టం ఉంటున్నప్పటికీ రైతులు మాత్రం బోనస్‌తో సన్నాలనే సాగు చేస్తున్నారు. రైతులు సన్నధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనూ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో కాక రోజుల తరబడి పడిగాపులు కాసిన ఘటనలు ఉన్నాయి. ఈసారి ధాన్యం కొనుగోళ్లపై బోనస్ ఎఫెక్ట్ పడే అవకాశాలు కూడా ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. రైతులు విక్రయించిన ధాన్యానికి సకాలంలో బోనస్ ఇవ్వని కారణంగా ఏ మేరకు ధాన్యం సేకరణ జరుగుతుందో చూడాలి. అదీగాక స్థానిక ఎన్నికల కోడ్ ప్రభావం కూడా బోనస్‌పై పడిందని భావిస్తున్నారు.

## తెలంగాణ సంపాదన దోచుకున్నారు: కడియం



**జనగామ-సూర్య వాస్తవం, అక్టోబరు 12:** బీఆర్ఎస్, కేసీఆర్ కుటుంబంపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సంపాదనని కల్వకుంట్ల కుటుంబం దోచుకుందని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇప్పుడు కేసీఆర్ కుటుంబం కాంగ్రెస్‌ని తప్పుబట్టే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇవాళ(ఆదివారం) జనగామలో మీడియాతో మాట్లాడారు కడియం శ్రీహరి. మాజీ మంత్రి కేటీఆర్ ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఉంటే, ఆయన చెల్లి కవిత లిక్కర్ కేసులో జైలుకు వెళ్లివచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధిపై బీజేపీ మంత్రులకు, ఎంపీలకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అడ్డుకోవడానికి మాత్రమే బీజేపీ నేతలు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు కడియం శ్రీహరి. తెలంగాణ సాయుధ పోరాటానికి పేటెంట్ హక్కు కమ్యూనిస్ట్ పార్టీదే అని ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ ఇచ్చారని నొక్కిచెప్పారు. దండోరా ఉద్యమానికి పేటెంట్ హక్కు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగదని, అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో పేటెంట్ హక్కు రేవంత్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని కడియం శ్రీహరి ఉద్ఘాటించారు.

## ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో మోసం

**జగిత్యాల-సూర్య వాస్తవం, అక్టోబరు 12:** మెటా ఫండ్ ప్రో అనే క్రిప్టో కరెన్సీ స్కీమ్‌లో పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని ప్రజలను మోసం చేసిన వ్యవహారాలు జగిత్యాలలో వెలుగులోకి వస్తున్నాయి. యేడాది క్రితం పలువురు వ్యక్తులు కీలకంగా వ్యవహరించి భారీగా పెట్టుబడులు పెట్టించారు. మెటా ఫండ్ ప్రో అనే యాప్‌లో పెట్టుబడి పెడితే మూడింతల లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేస్తున్న ఘటనలు ఒక్కొక్కటికి బయటకు వస్తున్నాయి. ఎక్కువ మందిని స్కీమ్‌లో జాయిన్ చేస్తే భారీగా డబ్బు సంపాదించవచ్చని ఆశ చూపి పెట్టుబడులు రాబట్టారు. ఈ వ్యవహారంలో జగిత్యాల, కొడిమ్యాల పోలీసులు ఇప్పటికే ముగ్గురు వ్యక్తులపై రెండు కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. కేసులో ఇంకా ఎవరెవరి పాత్ర ఎంత ఉందన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బీసీలను అవమానిస్తే తాట తీస్తాం



**ప్యాపిలి- సూర్య వాస్తవం, అక్టోబర్12:** ప్యాపిలీ పట్టణము నందు విలేకరుల సమావేశం లో డోన్ ఎమ్మెల్యే జయ సూరప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫేర్ని నాని కి ప్రజలు అధికార మదం తగ్గించినప్పటికి అహంభవం తగ్గినట్లు లేదు. అడ్డగోలుగా రోడ్డెక్కి రాద్ధాంతం చేయడమే కాకుండా చట్టాన్ని పరిరక్షించే పోలీసులపై దాడి చేయడం వారిని అవమానించడం సిగ్గుచేటు. ఒక బీసీ బిడ్డ ఆర్ పేట పోలీస్ స్టేషన్ ఏం సి. ఐని వమానించేలా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఫేర్ని నాని లాంటి వీధి రౌడీలకు రాజకీయాల్లో ఉండే అర్హత ఏమాత్రం లేదు. ఫేర్ని నాని.. బీసీలు అంటే ఎందుకంత చిన్నచూపు. ఒక బీసీ చేతిలో 50వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడిపోవడం పార్టీలో ప్రభుత్వంలో బీసీలకు పెద్ద పీట వేయడానికి జీర్ణించుకోలేక నీచ రాజకీయాలకు తెగబడ్డారు. ఐదేళ్లు అధికారంలో ఉండి అడ్డగోలుగా వ్యవహరించడమే కాకుండా ఇప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిత్యం శ్రమించే పోలీసులపై దాడికి దిగడం హర్షించం. రాష్ట్రంలోని బీసీల అందరిని ఏకం చేసి బీసీ సమస్యలపై పోరాడిన మా బీసీ నాయకుడు కొల్లు రవీంద్ర పై అవాకులు చవాకులు పేలితే తాటతీస్తాం. బీసీలకు రాజ్యాధికారం ఇవ్వడం చూసి సహించలేక నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని బందరు అభివృద్ధిని ఫెర్నినాని జీర్ణించుకోలేకపోతున్నాడు. తమ దోపిడీలు ఇక సాగవని అర్థమై.. ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. గత ఐదేళ్లలో రాష్ట్రంలోని బీసీలను అణిచివేయాలని ప్రయత్నించినారు. బీసీలపై, దాడులు దౌర్జన్యాలు హత్యలతో కర్కషంగ వ్యవహరించారు. తోట చంద్రయ్య అమర్నాథ్ గౌడ్ లాంటి బీసీలను అరాచకంగా చంపారు. ఇప్పుడు బీసీ అధికారులపై దాడులకు తెగబడుతున్నారు, బెదిరిస్తున్నారు. బీసీ నాయకత్వంపై, అధికారులపై దాడి చేస్తామంటే ఊరుకునేదే లేదు. వైసిపిని ఫెర్ని నాని లాంటి జగన్ రెడ్డి తొత్తులనను బీసీల జోలికి వస్తే తాటతీస్తాం. పోలీస్ స్టేషన్లో బీసీల పట్ల అనుచితంగా వ్యవహరించినందుకు ఫేర్ని నాని క్షమాపణ చెప్పాలి. లేకుంటే రాష్ట్రంలో వైసిపి నేతలు రోడ్లపై తిరుగునీయకుండా అడ్డుకుంటాం, బీసీల సత్తా ఏంటో చూపిస్తాం.

# కోటి సంతకాల ఉద్యమం ప్రారంభం



**గుత్తి సూర్య వాస్తవం అక్టోబర్12 :** గుత్తి ఆర్ అండ్ బి బంగ్లాలో వైసీ పీ పట్టణ కన్వీనర్ మధు సూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కోటి సం తకాల ప్రజా ఉద్యమం కరపత్రా లను ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా వైసిపి పట్టణ కన్వీనర్ మ ధు సూదన్ రెడ్డి,మండల ఉపా ధ్యక్షుడు నేమతాబాద్ రఘు నా థ్ రెడ్డి,వైసిపి పట్టణ,మండల మాజీ కన్వీనర్లు గోవర్ధన్ రెడ్డి,హు స్సేన్ పీరా మాట్లాడుతూ ప్రతిభా వంతులైన పేద విద్యార్థులకు వై ద్య,విద్య పేదోడికి వైద్య సేవలు దూరం చేసేందుకు కూటమి స ర్కార్ ప్రయత్నిస్తుందన్నారు.దే శంలో ఎక్కడలేని విధంగా పేదల కు ఉచిత విద్య,వైద్యం అందిం చాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీల నిర్మా ణానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఏ పీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహ న్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 10 నుంచి నవంబర్ 22వ తేదీ వరకు మెడికల్ కాలేజీ ప్రైవేటీ కరణపై పలు నిరసన కార్యక్ర మాలు చేపడుతున్నట్లు తెలిపా రు.కావున రేపు జరిగే నిరసన కార్యక్రమానికి వైసీపీ నాయకు లు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీ నర్ మధుసూదన్ రెడ్డి,వైసీపీ ప ట్టణ మండల మాజీ కన్వీనర్లు గో వర్ధన్ రెడ్డి,పీరా,వైసీపీ మండల ఉపాధ్యక్షులు నేమతాబాద్ రఘు నా థ్ రెడ్డి,సీనియర్ నాయకులు సివి.రంగారెడ్డి,సుభాష్ రెడ్డి,రంగ స్వామి,గురు ప్రసాద్ యాదవ్, నూర్ నాయక్,మున్సిపల్ వైసీపీ వింగ్ అధ్యక్షుడు యువనాయకు డు మహ మ్మద్ షఫీ,వైసీపీ జిల్లా మైనారిటీ నాయకులు కటిక ము న్న,కటిక అన్వర్,డిష్ అన్వర్,వై ఎండి ఫయాజ్,కౌన్సిలర్లు రమణ, వెల్డింగ్ రవూఫ్,గోపీనాథ్ రెడ్డి,మ రియు రాష్ట్ర,జిల్లా,మండల స్థా యి అనుబంధ సంఘ నాయకు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్పీ కార్యాలయం ఎదుట

# దంపతుల ఆత్మహత్యాయత్నం

◆ ఇద్దరు దంపతులపై కేసు నమోదు ◆ అనంతపురం టూటౌన్ సి.ఐ శ్రీకాంత్

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** కళ్యాణదుర్గం మండలం కుర్లపల్లికి చెందిన గుడ్డెప్ప గారి అశోక్ స్వయాన అతని మామ గాలి ఆంజనేయులు (భార్య తండ్రి) కు సుమారు మూడు సం,,రాల క్రితం 18 లక్షలు రూపాయలు అప్పుగా ఇచ్చాడు. కంబదూరు మండలం ఐపార్లపల్లికి చెందిన భం భం స్వామి అలియాస్ రామ కృష్ణ స్వామి మధ్యవర్తిగా ఉన్నాడు. అయితే... అశోక్ మామ గాలి ఆంజనేయులు ప్రస్తుతంచనిపోయాడు. అతని భార్య లక్ష్మీ దేవి అనంతపురంలోని రుద్రం పేట ఏరియా లో నివాసం ఉంటోంది. అప్పు ఇచ్చిన డబ్బులు కోసం అత్త వద్దకు వెళ్ళి ఇవ్వమని అడిగాడు. అక్కడ డబ్బులు ఇవ్వలేదు... న్యాయం జరగలేదని అనంతపురం డీఎస్పీ ఆఫీసు ముందర వచ్చి రోడ్ కు అడ్డంగా కూర్చొని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించారు. ఈవిధంగా వారి స్వప్రయోజనాల కోసం రోడ్ కు అడ్డంగా కూర్చొని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నము చేసిన ఇద్దరి దంపతులపై చట్టప్రకారం కేసు నమోదు చేయడమైనదనీ తెలిపారు. ఎవరైనా కానీ వారి స్వప్రయోజనాల కోసం ఇలా చేయడం చట్టవిరుద్ధం... ఏదైనా పోలీస్ స్టేషన్ ద్వారా గాని కోర్టు ద్వారా గానీ చట్ట పరిధిలో సమస్యను పరిష్కారం చేసుకోవాలని అనంతపురం టూటౌన్ సి.ఐ తెలిపారు.

# ఈతకు వెళ్లి హంద్రీ-నీవా కాలువలో విద్యార్థి గల్లంతు





**మదనపల్లి సూర్య వాస్తవం:** ఆదివారం సెలవు రోజైనా పాఠశాల కు వెళ్లిన 10 వ తరగతి విద్యార్థి హంద్రీనీవా కాలువలోకి ఈతకు వెళ్లి గల్లంతయ్యాడు. ఈ విషాదకర సంఘటన మదనపల్లె లో వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. రామారావు కాలనీకి చెందిన సురేష్, సరళ దంపతుల కుమారుడు సాయికిరణ్(16) బసినికొండ అభ్యుదయ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం కూడ స్కూల్ యజమాన్యం స్పెషల్ క్లాసుల పేరుతో తరగతులు నిర్వహించడంతో పాఠశాలకు వెళ్ళాడు. మధ్యాహ్నం భోజన సమయంలో తోటి స్నేహితులతో కలిసి పాఠశాల పక్కనే వెళుతున్న హంద్రీనీవా కాలువలోకి ఈతకు వెళ్ళాడు. సాయికిరణ్ కాలువలోకి దిగగానే ప్రవాహం ఎక్కువగా ఉండడంతో కొంత మేర కొట్టుకుపోతుండడంతో తోటి విద్యార్థులు కేకలు వేశారు. ఆ సమయంలో అక్కడ ఆవులు మేపుకుంటున్న ఓ మహిళా రైతు గమనించి కాలువలో కొట్టుకుపోతున్న విద్యార్థికి తన చీర అందించింది. అయినా దాన్ని పట్టుకోలేని ఆ విద్యార్థి కాలువలో కొట్టుకుపోయి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి గాలింపు చేపట్టారు. అయినా విద్యార్థి ఆచూకి తెలియక పోవడంతో కిలోమీటర్ల మేర కాలువలో గాలింపులు కొనసాగిస్తున్నారు.

## పారదర్శకంగా సదరం సర్టిఫికెట్లు

# మంజూరు చేయాలి



**అనంతపురం - సూర్య వాస్తవం, అక్టోబర్ 12:** ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్ ని ప్లాట్ నెంబర్ : 99, సంత్ గురు రవిదాస్ కాలనీ, ఉప్పరపల్లి పంచాయతీలో దివ్యాంగుల కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి అనంత జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతపురం జిల్లా వ్యాప్తంగా గత ఆగస్టు నెలలో 9600 మందికి పింఛన్ నిలుపుదల నోటీసులను ఆయా సచివాలయాల ద్వారా దివ్యాంగులకు నోటీసులను అందజేసింది. అయితే ఇందులో ఎంతోమంది అర్హత కలిగిన దివ్యాంగులు ఉండటంతో ఇదే ఆగస్టు నెలలో దివ్యాంగుల సంఘాల ఆధ్వర్యంలో 21వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించడం జరిగింది. దీనికి స్పందించిన ప్రభుత్వం మరొకసారి ఎంపీడీవో మరియు మున్సిపల్ ఆఫీసులకు అప్పీళ్లకు అవకాశం కల్పించింది. ఇందులో 9600 మందికి గాను 8690 మంది అప్పీళ్లకు వెళ్లడం జరిగింది. వీరందరికీ బుధ, గురు, శుక్రవారాల్లో కేటాయించిన హాస్పిటల్స్ లో పున పరిశీలన చేస్తూ ఉన్నారు. ఈసారైనా అర్హత కలిగిన దివ్యాంగులకు ఎటువంటి పరిస్థితుల్లోనూ పింఛన్ పోకూడదు అనేది మా అసోసియేషన్ తరపున వాదన. దయచేసి అందరికి పారదర్శకంగా పింఛలను చెక్ చేసి సదరం సర్టిఫికెట్స్ అందజేసి యధావిధిగా పింఛన్లు అందజేయాలి. ఈ కార్యక్రమంలో బదిర సంఘం జిల్లా అధ్యక్షుడు పక్కిరప్ప, గుంతకల్, తాడిపత్రి, సింగనమల నియోజకవర్గం అధ్యక్షులు సర్వేష్, రామిరెడ్డి, ఈశ్వర్ మరియు వికలాంగుల సహాయకుడు సుధాకర్ తో పాటు ఈసీ మెంబర్లు నరేంద్ర, శ్రీనివాసులు, రాజు, శివన్న, షరీఫ్ ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు.

## రెండు కుటుంబాల మధ్య చెలరేగిన వివాదమే

# గొడవకు కారణం

- తప్పుడు ప్రచారాలు చేసే చర్యలు
- అనంతపురం అర్బన్ డీఎస్పీ, నాలుగో పట్టణ సీఐ



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, అక్టోబర్ 12:** అనంతపురం ఏ.ఆర్ కానిస్టేబుల్ హరినాథ్, భువన్ చక్రవర్తి కుటుంబాలు గొడవపడటంపై పోలీసులు శనివారం నాడు రెండు వైపులా కేసులు నమోదు చేశాయి . అయినా కొన్ని పత్రికలు తప్పుడు ప్రచారాలు చేశాయని తెలిపారు అనంతపురం డి.ఎస్.పి శ్రీనివాసులు, నాల్గవ పట్టణ సిఐ జగదీష్. శనివారం జరిగిన ఘటనపై ఇరు కుటుంబాలపై కేసులు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలకు ఉపక్రమించిన అనంతపురం నాల్గవ పట్టణ పోలీసులు.రెండు కుటుంబాల మధ్య చెలరేగిన వివాదమే తప్ప ఇందులో ఎలాంటి రాజకీయ కోణము లేదనీ ఈ రెండు కుటుంబాలు కూడా ఒకే భవనంలో రెండు వేర్వేరు పోర్షన్లలో నివసిస్తున్నారు. ఈ రెండు కుటుంబాల మధ్య గత కొన్నాళ్లుగా విబేధాలు ఉన్నాయన్నారు.ఈక్రమంలో... చిన్న పిల్లలు క్రికెట్ ఆడుకునే విషయంలో నిన్న, మొన్న ఇరు కుటుంబాలు గొడవపడ్డాయి. వాదలాడుకుని ఒకరిపై ఒకరు భౌతికంగా (చేతులతో) కొట్టుకోవడం జరిగిందనీ ఇరు కుటుంబాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేయడంతో నాల్గవ పట్టణ పోలీసులు రెండు వైపులా నిన్ననే అనగా 11-10-25 తేదీన కేసులు నమోదు చేశారు.దర్యాప్తు కొనసాగుతోంది.... ఇరు కుటుంబాల మధ్య ఉన్న వ్యక్తిగత విబేధాల వల్ల వాగ్వాదం, చేతులతో కొట్టుకున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిందన్నారు.కానిస్టేబుల్ కుటుంబం ఫిర్యాదు ఇచ్చినా కేసు నమోదు చేయలేదని పత్రికలలో వచ్చిన ఆరోపణలు అవాస్తవమని వాస్తవాలు తెలుసుకోకుండా అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవనీ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకులకు గాయాలు



**మదనపల్లె, సూర్య వాస్తవం:** రోడ్డు ప్రమాదంలో బెంగుళూరు కు చెందిన ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఆదివారం మదనపల్లె మండలంలో జరిగింది. తాలూకా సిఐ కళా వెంకటరమణ కథనం మేరకు.. బెంగుళూరు ఎలక్ట్రానిక్ సిటీ కు చెందిన మల్లిఖార్జున, ముత్తురాజు లు శనివారం దైవ దర్శనార్థం ద్విచక్రవాహనంలో తిరుమల కు వెళ్లారు. దర్శనానంతరం స్వగ్రామానికి బయల్దేరారు. మార్గమధ్యంలోని సిటియం పంచాయతి పాలెంకొండ వద్ద వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనున్న డివైడర్ ను ఢీకొని కిందపడ్డారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకులను స్థానికులు గుర్తించి 108 లో మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగుళూరు కు తరలించారు. తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామిగా గూగుల్ టెక్స్ సంస్థ

## మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు

**రామకుప్పం సూర్య వాస్తవం అక్టోబర్12 :** ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖపట్నం రావడంతో ప్రగతి పరుగులు పెడుతుందని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే విధంగా సీఎం చంద్రబాబు పరిశ్రమలుపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకొస్తున్నారు. దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థ నిర్మాణానికి వేగవంతంగా పనులు, భూ కేటాయింపు, పవర్ సప్లై ప్రారంభమవుతుందన్నారు. 16 నెలల్లోనే రాష్ట్రానికి 11.20 లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించడంతో 9.5 లక్షల ఉద్యోగాలు లభించాయన్నారు. గూగుల్ సంస్థ రావడంతో యువతకు మార్గదర్శకాలతో ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందుతున్నాయి. నాడు ఐటి రంగానికి హైదరాబాద్ మార్గదర్శిగా నిలిచారో.. నేడు ఏఐ డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శకంగా ఏపీని మరోసారి ప్రపంచానికి చంద్రబాబు నిలపనున్నారన్నారు.

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




**పత్తికొండ, టౌన్ సూర్య వాస్తవం అక్టోబర్ 12 :** పత్తికొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ కర్నూలు ఎంపీ బసిపాటి నాగరాజు . పత్తికొండ నియోజకవర్గంలోని 42 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 30 లక్షల 30 వేల రూపాయలు మంజూరైంది. అందుకు సంబంధించిన చెక్కులనుపత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్, ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కష్టకాలంలో కుటుంబానికి పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటున్నారని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. సాంబశివరెడ్డి పడవల సుధాకర్ శ్రీనివాసులు వెంకటపతి తిమ్మాయ చౌదరి మహేష్ గుప్తా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి పరిశ్రమల సందర్శన




**శాంతిపురం, సూర్య వాస్తవం, అక్టోబర్ 12 :** శాంతిపురం మండల పరిధిలోని తులసి నాయన పల్లి వద్ద ఉన్న ఆదర్శ పాఠశాల విద్యార్థులు స్థానిక పరిశ్రమలను సందర్శించారు. ఇందులో భాగంగా వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేసే పరిశ్రమల గురించి విద్యార్థులకు ఒకేషనల్ టీచర్ గిరి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్థానిక హెరిటేజ్ పాల డైరీని, కుప్పం పారిశ్రామిక వాడలో ఉన్న స్క్రైబర్ డైనమిక్స్ ఫుడ్ ఇండస్ట్రీని, సందర్శింపజేసి విద్యార్థులకు ఆ పరిశ్రమలలో ఏర్పాటు అయ్యే ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ గిరి విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**మదనపల్లె సూర్య వాస్తవం:** గుర్తు తెలియని వ్యక్తి స్థానిక చిత్తూరు బస్టాండ్ లో ఆదివారం మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఒకటో పట్టణ సీఐ మహమ్మద్ రఫీ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సుమారు 48 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తి చిత్తూరు బస్టాండ్ సమీపంలోని ఉషా థియేటర్ వద్ద మృతి చెంది పడి ఉంటాన్ని స్థానికులు గుర్తించి తమకు సమాచారం అందించారన్నారు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో మృతుడు ఎవరన్నది తెలియ రాలేదన్నారు. దీంతో మృతదేహాన్ని స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించామని తెలిపారు. మృతునికి సంబంధించిన కుటుంబ సభ్యులు లేదా బంధువులు ఎవరైనా ఉంటే తమను సంప్రదిస్తే మృతదేహాన్ని అప్పగిస్తామని, ఎవరు రాని పక్షంలో అంత్యక్రియలు నిర్వహిస్తామన్నారు.

# గ్యార్మి పండుగ జరుపుకున్న కూరగాయల వ్యాపారులు



**రాయచోటి-సూర్య వాస్తవం,అక్టోబర్ 12:** ముస్లింల గ్యార్మీ ప్రత్యేకత అనేది షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (ర) స్మారకార్థం జరుపుకునే ఒక ప్రత్యేక పండుగ. ఈ పండుగను ప్రతి సంవత్సరం ఇస్లామిక్ చాన్ నెల అయిన రబీ–అల్–ఆఖిర్ 11వ రోజున జరుపుకుంటారు. అందలో భాగంగానే రాయచోటి పట్టణంలోని వీరభద్ర స్వామి టెంపుల్ ఎదురుగా ఉన్న మార్కెట్ నందు కూరగాయల వ్యాపారస్తులం దరూ సంయుక్తంగా కలిసి గ్యార్మి పండగ సందర్భంగా అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ముస్లిం మైనార్టీ నేతలు షేక్.జాకీర్ హుస్సేన్, షేక్.ఫయాజ్ అహ్మద్, షేక్.రియాజుర్ రెహమాన్, రౌనఖ్ హుస్సేన్, వైయస్సార్ ఖదీర్, చిల్లీస్ ఉమర్, బాబులు బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పామిడిలో ఘనంగా

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకలు



**పామిడి -సూర్య వాస్తవం, సెప్టెంబర్12:** పామిడి పట్టణంలో ఆర్ఎస్ఎస్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పామిడి నగరంలో ఆర్ఎస్ఎస్ తోటి విజయదశమి ఉత్సవం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ విజయదశ ఉత్సవాలు దేశవ్యాప్తంగా 75 వేల ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దాంట్లో భాగంగా పామిడి పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన విజయదశమి ఉత్సవంలో ఆర్ఎస్ఎస్ అఖిలభారత అధికారి ఏలే శ్యాం కుమార్ మాట్లాడుతూ ఈ 100 సంవత్సరాల సందర్భంగా ప్రజల్లో దేశభక్తిని పెంచే పని, హిందువుల్లో చైతన్యాన్ని మరియు ఐక్యతను నిర్మాణం చేసి పని ఆర్ఎస్ఎస్ చేస్తుంది. ఈ శతాబ్ది వేడుకలు 2025 దసరా నుంచి ప్రారంభమై 2026 విజయదశమి వరకు కొనసాగుతాయి. 8 రకాల కార్యక్రమాలతో సమాజంలో ఉండేటువంటి ప్రముఖులు మహిళలు యువత హిందూ సమాజం లోని అన్ని వర్గాల వాళ్ళు భాగస్వాములయ్యే విధంగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ శతాబ్ది వేడుకలలో పంచ పరివర్తన పేరుతోటి సమాజానికి ఆర్ఎస్ఎస్ పిలుపునిస్తున్నది. సామాజిక సమరసత పాటించడం భారత కుటుంబ జీవన విలువలను పరిరక్షించుకోవడం. పర్యావరణాన్ని నీటిని సంరక్షించుకోవడం . స్వదేశీ ఉత్పత్తులు ఉపయోగించడం . ప్రతి పౌరుడు విధిగా తన కర్తవ్యాన్ని పాటించడం. ఈ ఐదు రకాల విషయాలని పంచ పరివర్తన పేరుతోటి సామాజిక పరివర్తనకి ఆర్ఎస్ఎస్ దేశవ్యాప్త పిలుపునిస్తున్నది,పామిడి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు గణవేష్ ధరించి పాల్గొన్నారు. పామిడి పట్టణంలో హిందూ బంధువులు, మాతృమూర్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా పార్థసారథి జన్మదిన వేడుకలు





**నాయుడుపేట సూర్య వాస్తవం అక్టోబర్ 12 :** తెలుగుదేశం పార్టీ నాయకులు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ భర్త ఎన్. పార్థసారథి జన్మదిన వేడుకలు ఆదివారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం పలువురు నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, పార్థసారధి దంపతులకు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్. పార్థసారథి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో,ఆనందంగా ఉంటూ ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పోట్లపూడి రాజేష్,నిత్యం కృష్ణారెడ్డి, గోను బాబు, ఆబోతుల బాబు, తదితరులు పాల్గొన్నారు.






**నాయుడుపేట సూర్య వాస్తవం అక్టోబర్ 12 :** తెలుగుదేశం పార్టీ నాయకులు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ భర్త ఎన్. పార్థసారథి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం పట్టణంలోని మేరీ అనాధ వృద్ధాశ్రమంలో టిడిపి నేత ఆకుల కుబేరు మణి ఆధ్వర్యంలో టిడిపి నేత పార్థసారథి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుబేరు మణి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ పార్థసారథి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో,ఆనందంగా ఉంటూ ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బల్లి ముత్యాలయ్య,లక్ష్మీపతి,ఆశ్రమ నిర్వాహకులు సునీత బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

**చంద్రగిరి, సూర్య వాస్తవం అక్టోబర్ 12 :** చంద్రగిరిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. మొదటిరోజు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 9 నుండి 11 గంటల వరకు చతుష్టార్చన, పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం సీతారామ సమేత లక్ష్మణస్వామివారి ఉత్సవమూర్తులను విమాన ప్రదక్షిణగా యాగశాలకు వేంచేపు చేశారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పవిత్ర హోమాలు నిర్వహిస్తారు.

# నెలబల్లి పీఏసీఎస్ అధ్యక్షుడిగా ముప్పాళ్ల శ్రీహరి రెడ్డి




**దొరవారి సత్రం, సూర్య వాస్తవం, అక్టోబర్ 12:** దొరవారి సత్రం మండలంలోని నెలబల్లి సహకార సంఘం (పిఎసిఎస్) అధ్యక్షునిగా ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి ఎంపికయ్యారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు, పార్టీ విజయానికి కృషి చేసిన నేతలకు పదవులు కేటాయించాలని ఆదేశించగా, ఆ దిశగా స్థానిక శాసన సభ్యురాలు డా. నెలవల విజయశ్రీ, పార్టీ ఇంచార్జి మాజీ ఎంపీ నెలల సుబ్రహ్మణ్యం లు ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి కి అవకాశం కల్పించారు. ఏకొల్లు గ్రామానికి చెందిన శ్రీహరి రెడ్డి తండ్రి రాజారెడ్డి గారు పూర్వంలో గ్రామ సర్పంచ్‌గా ప్రజా సేవ అందించి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. ఆయన మార్గంలోనే శ్రీహరి రెడ్డి జడ్పిటిసి సభ్యునిగా ఐదేళ్లపాటు పనిచేసి మండల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారు. తెలుగుదేశం పార్టీకి విశ్వసనీయ నాయకునిగా కొనసాగుతూ, ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో డా. నెలవల విజయశ్రీ విజయంలో కీలకపాత్ర పోషించారు. రైతుల సంక్షేమం, సహకార రంగ బలోపేతం లక్ష్యంగా ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి ని నెలబల్లి పిఎసిఎస్ అధ్యక్షునిగా నియమించారని పార్టీ వర్గాలు తెలిపాయి. డైరెక్టర్లుగా మల్లేపల్లి సుబ్రహ్మణ్యం (తొగరాముడి), సంచి విజయకుమార్ (తనియాలి) లను ఎంపిక చేశారు. తదనంతరం ఏకొల్లు మాజీ సర్పంచి యాగాని కృష్ణమూర్తి, టిడిపి నాయకులు కిష్టయ్య, గోపాల్ రెడ్డి, ముత్యాల బాబు తదితరులు శ్రీహరి రెడ్డి, సుబ్రహ్మణ్యం, విజయ్ లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డిని సన్మానించిన జలదంకి మదన్ మోహన్ రెడ్డి

**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 12 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యుడుగా నియమితులైన పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జలదంకి మదన్ మోహన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆదివారం నెల్లూరు నగరంలోని పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి నివాసంలో ఆయనను జలదంకి మదన్ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి,ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.

# ఎంపీపీ కుమార్తె వివాహానికి పూల శ్రీనివాస్ రెడ్డి



**సూర్య వాస్తవం, నల్లచెరువు, అక్టోబర్ 12:** అనంతపురంలోని ఓ కన్వెన్షన్ హాల్ నందు నల్లచెరువు మండలం, చెవిటివారి పల్లి గ్రామానికి చెందిన ఎంపీపీ.రమణారెడ్డి కుమార్తె నికిత వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాస రెడ్డి గార . ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేసిన కావేరిపాకం పురుషోత్తం





**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 12 :** నాయుడుపేట పట్టణంలోని గాంధీ మందిర ప్రాంతంలో ఆదివారం బ్రెయిన్ డెడ్ తో కన్నుమూసిన కావేరి పాకం పురుషోత్తం(48) నేత్రాలను ఆయన కుటుంబ సభ్యులు దానం చేశారు. మృతుడు పురుషోత్తం సతీమణి కావేరి పాకం సుమలత హైదరాబాదులోని ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కు తన భర్త నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

## 25న పెద్ద శేష వాహనంపై మలయప్ప స్వామి దర్శనం

**తిరుమల, సూర్య వాస్తవం, అక్టోబర్ 12 :** తిరుమలలో అక్టోబర్ 25వ తేదీన నాగుల చవితి పర్వదినం సందర్భంగా పెద్దశేష వాహనంపై రాత్రి 7 నుండి 9 గంటలవరకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయ దేవేరులతో కలిసి దర్శనమివ్వనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నారు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీ వైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )